RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 18 మంగళవారం సంపుటి : 29 సంచిక : 64



# ఎంపీ వైవీ మాతృమూర్తి కి నివాళి అర్పించిన నాయకులు

2లో

## కలెక్టర్ తమీమ్ చర్య కు ఫిదా అయిన

# పిర్యాది దారులు

- అర్జీదారులారా.... అన్నం తిని వెళ్ళండి!
- మీకోసం నిర్వహణలో కలెక్టర్ వినూత్న శైలి
- అర్జీల పరిష్కారము, ప్రజలతో వ్యవహారంపై ప్రత్యేక దృష్టి.
- సమస్యలు విని, భరోసా ఇచ్చి, అన్నం పెట్టి పంపిస్తున్న అన్సారియా

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం... ' మీకోసం '. అదే స్ఫూర్తితో జిల్లాలో దీనిని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. అర్జీల పరిష్కారంతో పాటు అర్జీదారులతో వ్యవహరించే తీరుపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు రాగి జావ,ఇతర స్నాక్స్ అందిస్తున్న అధికారులు ఇప్పుడు భోజనం పెట్టేలా ఏర్పాట్లు చేశారు.

### గౌరవ స్వాగతం...

వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి వస్తున్న అర్జీదారులకు సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇస్తున్నారు జిల్లా కలెక్టర్. కలెక్టరేట్ ప్రాంగణంలోకి ప్రవేశించిన వారికి " మీ సమస్య చెప్పండి . . అర్జీ రాస్తాం" అంటూ వారిని కూర్చోబెట్టి మాట్లాడటం దగ్గర నుంచి సంబంధిత శాఖ ఉన్నతాధికారుల వద్దకు, తరువాత కలెక్టరు వద్దకు వారిని తీసుకు వెళ్లేలా ప్రత్యేక సిబ్బందిని ఇప్పటికే నియమించారు. ఇందులో భాగంగా వారి వంతు వచ్చే వరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ లో కూర్చోబెట్టి మంచి నీరు, బిస్కెట్లు , రాగి జావ వంటివి అందిస్తున్నారు. అయితే సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజలు ఆకలితో ఇబ్బంది పడకుండా వీటికి అదనంగా మంచి భోజనం పెట్టించాలని కలెక్టరు నిర్ణయం తీసుకున్నారు.

### భరోసాతో వీడ్కోలు..

ప్రజలు చెప్తున్న సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టరు ...వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చి పంపిస్తున్నారు. అంత మాత్రమే కాదు.. "మీ కోసం" కార్యక్రమం మధ్యాహ్నం సుమారు 3 గంటల వరకు కొనసాగుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అర్జీదార్లకు భోజనం పెట్టేలా అన్న క్యాంటీన్ నిర్వాహకులతో చర్చించారు. ఈ క్రమంలోనే సోమవారం నుంచి అర్జీదారులకు కలెక్టరేట్ లో భోజన సదుపాయాన్ని కల్పించారు.ఏకంగా కలెక్టరు తో పాటు జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం 500 మందికి భోజనం పెట్టేలా చర్యలు చేపట్టారు.కలెక్టరు తీసుకున్న ఈ నిర్ణయంపై అర్జీదారులు హర్షం వ్యక్తం చేసారు .

2లో

# ఉపాధి నిధులు ఎక్కడ....?

- గతంలో ఏనాడు ఈ దుస్థితి కూలీలు ఎదుర్కోలేదు
- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(అగ్ని ప్రతినిధి యర్రగొండపాలెం/అమరావతి) నిద్ర లేచింది మొదలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ఉపాధి కూలీలు తమ విధులను నిర్వహించుకుని పోతుంటారు. కానీ సుమారు 70 కోట్ల రూపాయల నిధులను చెల్లించలేని పరిస్థితి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నెలకొందని,ఆనిధులు ఎక్కడ అంటూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే, రాష్ట్ర వైకాపా అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. సోమవారం ఆయన తాడేపల్లి లో పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి రాష్ట్రంలో ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఏనాడు కూడా ఇటువంటి పరిస్థితి నెలకొని లేదని ఆయన అన్నారు. ఉపాధి పనులకు దిగువ స్థాయి వర్గాలు మాత్రమే హాజరవుతారని కానీ వారికి నిధులను అందజేయడం లో మీనమేషాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సైతం మీనమేషాలు లెక్కిస్తున్నారంటే రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో మీకు అందుబాటులో ఉంటామని మీ సమస్యలను తన సమస్యలుగా భావిస్తానని మీకు వెన్నంటి ఉంటా అంటూ అడ్డగోలు హామీలు ఇచ్చి మరి అధికారం చేపట్టిన తర్వాత చివరకు కూలీలకు నిధులు మంజూరు చేయడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఏ నాయకుడికి ఐనా నైతిక విలువలు ముఖ్యమని

2లో

# మార్క్ ఫెడ్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



- జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

అగ్ని న్యూస్,ఒంగోలు (మార్చి 17): జిల్లాలో ప్రభుత్వం ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు కందులకు 45 కొనుగోలు కేంద్రాలు, శనగలకు 35 కొనుగోలు కేంద్రాలు, మినుములకు 10 కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా నాఫెడ్ ఆధ్వర్యములో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేయటం జరిగిందని జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. కందుల కనీస మద్దతు ధర 7550/- (క్వింటా కు), శనగలు కనీస మద్దతు ధర 5650/- (క్వింటా కు) మరియు మినుములు

2లో

## ఎంపీ వైవీ మాతృమూర్తి కి నివాళి అర్పించిన నాయకులు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు (మార్చి 17) : రాజ్యసభ సభ్యులు వై. వి. సుబ్బారెడ్డి, మాతృమూర్తి పిచ్చమ్మ కి పలువురు వైకాపా నాయకులు ఘన నివాళులు అర్పించారు.మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ప్రకాశం జిల్లా వైయస్సార్సీపి మాజీ జిల్లా అధ్యక్షుడు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి,మాజీ మార్కాపురం శాసనసభ్యులు కే పీ నాగార్జున రెడ్డి, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాస రెడ్డి, తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, జనసేన నాయకులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యుల తో కలిసి నివాళి అర్పించారు.

## కలెక్టర్ తమీమ్ చర్య కు ఫిదా అయిన పిర్యాది దారులు

మొదటి పేజీ తరువాయి

### సహేతుకంగా పరిష్కరించాలి ..

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే అర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిసారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించాలని స్పష్టం చేసారు. "మీ కోసం" కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు సహేతుక, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లో నూ అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలనిఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, పార్ధసారధి, వర కుమార్, విజయ జ్యోతి, కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మార్క్ ఫెడ్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

కనీస మద్దతు ధర 7400/- (క్వింటా కు) గా ప్రభుత్వం నిర్ణయిచటం జరిగిందని, కనుక బహిరంగ మార్కెట్లో కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్నప్పుడు మార్క్ ఫెడ్ వారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధర ను పొందాలని దలారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.ఈ క్రాప్ లో కంది, శనగ మినుములు నమోదు అయిన అందరి రైతులను ప్రొక్యూర్మెంట్ కొరకు వెంటనే రెండు రోజులలో సి యం యాప్ నందు నమోదు చేయవలసినదిగా రైతు సేవ కేంద్రాలలోని వి ఏ ఏ, వి హెచ్ ఏ, వి ఎస్ ఏ లకు సూచించారు. రైతులు తమ పేర్లను నమోదు చేసుకొనే సమయములో పంట నూర్పిడి తేదీని కూడా నమోదు చేసుకోవాలని, తద్వారా తమ సరుకును అమ్ముకొను తేదీ రిజిస్టర్ మొబైల్ నెంబరుకు మెసేజ్ వచ్చును,రైతులు తమ సరుకును అమ్మే సమయములో తమ మొబైల్ నెంబరు,ఆధార్ బ్యాంక్ కు లింక్ అయినదో లేదో సరి చూసుకోవాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాలలో తమ పంటను విక్రయించు సమయములో సరుకును శుభ్రపరుచుకొని, ఆరబెట్టుకొని ప్రభుత్వము సూచించిన నాణ్యతా ప్రమాణాలలో ఉండే విధంగా చూసుకోవాలని, రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఉపాధి నిధులు ఎక్కడ....?

మొదటి పేజీ తరువాయి

సంబంధిత శాఖ మంత్రిగా ఉన్న మీరు ఉపాధి కూలీలకు నిధులు మంజూరు చేయడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారు అంటూ ఆయన నిలదీశారు. నిరుపేద ప్రజలు మాత్రమే ఉపాధి పనులకు హాజరవుతారని కానీ పేదలను మోసం చేసిన ఘనత నీకు మాత్రమే దక్కిందని ఆయన అన్నారు. మీరు గతంలో కొన్ని మాటలు మాట్లాడారని, పేదల పక్షాన తాను ఏనాడు ఉంటానని చెప్పిన మాటలు నిరుపేద ప్రజలను మోసం చేయడమే నా అంటూ ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులకు నిధులు మంజూరు చేస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే అని కానీ ఉపాధి కూలీలకు సైతం నిధులు వచ్చిన వాటిని ఎందుకు కూలీలకు అందజేయడం లేదంటూ ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అంటే కోటరీ ప్రభుత్వంగా మారిందని కేవలం వారి స్వలాభం కోసం రాజకీయాలను వినియోగించు కుంటున్నారని ఆయన విమర్శించారు. కూలి పనులకు హాజరైన కూలీలకు నిధులు మంజూరు కాకుంటే వారి గృహాల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకునే స్థాయిలో ప్రస్తుత నాయక గణం లేదని ఆయన అన్నారు. అదే అర్థమైతే ఏనాడో కూలీలకు రావాల్సిన నిధులను మంజూరు చేసి ఉండాలని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిరుపేదలకు రావలసినఉపాధి నిధులను మంజూరు చేయాలని ప్రజల మన్ననలను పొందాలని ఆయన కోరారు. లేని పక్షంలో తమ పార్టీ తరపున ఆందోళనలు చేయడానికి సిద్ధమని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రకటించారు.



## అనాథలకు అన్నదానం చేసిన తహశీల్దార్ మధు

అగ్ని న్యూస్, ఒంగోలు (మార్చి 17): సమాజం లోని అనాథలకు సేవ చేయటం అత్యుత్తమమైన సేవ అని కొత్తపట్నం మండల తహసీల్దార్ పిన్నిక మధుసూదన రావు అన్నారు. సోమవారం ఆయన జన్మదినం సందర్భంగా ఒంగోలు అన్నవప్పుడులోని శివం శరణాలయం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన కుటుంబ సమేతంగా ప్రారంభించారు. ముందుగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శరణాలయం లోని దేవస్థానంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శివం శరణాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు..ఈ సందర్భంగా మధుసూదన రావు కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం ఆయన శరణాలయం లోని వృద్ధులకు వస్త్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాచర్ల మండలంకు చెందిన పందర బోయిన పోలురాజు, సంతమంగులూరికి చెందిన యశోదర్ కు ఒక్కొక్కరికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇక నగరంలోని దాదాపు 300 మంది అనాథలు, యాచకులకు అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో మోటుపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అగ్ని న్యూస్,కొమరోలు(మార్చి 17) : మండలం లోని ముత్రాసు పల్లి గ్రామ సమీపంలోని అమరావతి - అనంతపురం జాతీయ రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడికి చేరుకున్న ఎస్ఐ నాగరాజు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతుడు తాటిచెర్ల గ్రామానికి చెందిన గంగెపోగు గురవయ్య(35) (అలియాస్ ఫ్రాన్సిస్)గా ఎస్సై నాగరాజు గుర్తించారు.ప్రమాదంపై కేసు నమోదు చేశామని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పరీక్ష కేంద్రం పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా




అగ్ని న్యూస్, ఒంగోలు (మార్చి 17) : జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి.ఒంగోలు లోని రామ్ నగర్ లో ఉన్న మున్సిపల్ పాఠశాలలో పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 183 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షలు ప్రశాంతం జరిగేందుకు సహకరించాలని ఆమె ప్రజలను కోరారు

## పరిక్షా కేంద్రం లోకి అట్టలు అనుమతించని హెడ్మాస్టర్




- పరీక్ష కేంద్రం వద్ద ఉద్రిక్తత
- ఎంఈఓ జోక్యం తో సద్దుమణిగిన వివాదం

అగ్ని న్యూస్,మార్కాపురం మార్చి 17) : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ ఓవరాక్షన్ వివాదానికి దారి తీసింది. పరీక్ష హాల్లోకి ఎగ్జామ్ ప్యాడ్లు అనుమతించబోమని హెచ్ఎం నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ నిర్ణయానికి తల్లిదండ్రులు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారి హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పరిస్థితిని సమీక్షించిన మండల విద్యాశాఖాధికారి రాందాస్ నాయక్ వెంటనే జోక్యం చేసుకుని, సమస్యను పరిష్కరించారు. ఎగ్జామ్ ప్యాడ్లను అనుమతిస్తూ విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనతో స్కూల్ యాజమాన్యం తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా అధికారుల పర్యవేక్షణ అవసరమని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.



## రోడ్డు వేశాము.. మిగతా విషయాల తో పనిలేదు...!

- ఇది కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అంటున్న జనం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 17): పట్టణం లోని స్టేట్ బ్యాంక్ సెంటర్లో కూటమి ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టింది. కానీ పాపం మిగిలిన రెండు రోడ్డు నిర్మాణ పనులను మాత్రం విస్మరించింది.ఆ రోడ్డు నిర్మాణ పనులలో సైతం రాజకీయాలు చేపట్టిన వైనం..రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. సరే ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్రాగునీటి ఇబ్బందులు తొలగించడానికి చర్యలు చేపట్టవలసిన నాయక అధికార ఘన మాత్రం మాకేం సంబంధం లేనట్లు ప్రవర్తిస్తున్నారని ఆ వీధి ప్రజానీకం వాపోతున్నారు. రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా సాగర్ నీటి పైపు లైనులను తొలగించారు. జరిగి నెలలు గడుస్తున్న నీటి నిర్మాణ పనులు మాత్రం జరగలేదు. ఈ విషయమై సంబంధిత గుత్తేదారును సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మాకు ఏమి సంబంధం అన్నట్లు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వారు అంటున్నారు అసలే వేసవికాలం. పంచాయితీ బోరు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గత కొద్ది సంవత్సరాలుగా గత ప్రభుత్వంలో జరిగిన సాగర్ నీటి ద్వారానే తమ నీటి సమస్యలు తొలుగుతున్నాయని, కానీ సాగర్ నీటిలో సాగర్ నీటి పైపులను తొలగించడంతో నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆ వీధి ప్రజానీకం అంటున్నారుఈ విషయమై సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులను వివరణ కోరడానికి ప్రయత్నించగా వారు ఏఒక్కరు అందుబాటులోకి రాకపోవడం విశేషం. ఏ ప్రభుత్వమైనా నాయకులైన, అధికారులైన నీటి సమస్య పరిష్కారానికి ముందు ఉండాలి కానీ ప్రస్తుత అధికారులు నాయకులు మాత్రం మా పనులు పూర్తయి అన్న రీతుల ప్రవర్తిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు సంబంధిత గృహాలకు చెందిన ప్రజలు ప్రశ్నించిన పట్టించుకున్న నాథుడు మాత్రం లేరు.ఆర్భాటంగా మేము రోడ్లు వేశామని,ఇది మా అభివృద్ధి అంటూ తెలియజేశారు. కానీ ప్రధాన రహదారిలో అడ్డగోలుగా రోడ్డు నిర్మాణం జరగడంతో పాటు గతంలో సక్రమంగా వస్తున్న సాఇర్ పైపు లైన్లను మాత్రం తొలగించిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కింది. సాగర్ పైపు లైన్లను తొలగించడంతో గడిచిన మూడు నాలుగు నెలలుగా నీరు లేక ఆ వీధి ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సంబంధిత ఆర్ డబ్ల్యుఎస్ అధికారులను సంప్రదించిన ఫలితం మాత్రం శూన్యం. గతంలో సాగర్ పైపులైన్ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరిగేది. అలాగే పంచాయతీ నీరు సైతం వచ్చి ఉండేదని ఆ వీధి ప్రజానీకం అంటున్నారు.. మరొక విషయం ఏమిటంటే ఆ వీధిలో స్థానిక కూటమికి చెందిన నాయక గణం తో పాటు ప్రతిపక్ష నాయకుడి హెూదా కలిగిన నాయకుల కుటుంబాలు సైతం నివాసం ఉంటున్నాయి కానీ చివరకు నీటి విషయంలో రోడ్డు ఎక్క వలసిన పరిస్థితి ఇరు పార్టీలకు చెందింది. అసలు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎవరో పైప్ లైన్లను ఎవరు తొలగించారు తొలగించిన పైప్ లైన్లు ఎక్కడ ఉన్నాయి. నేటికీ ఎవరికి తెలియని విషయం. రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా సాగర్ నీటి పైపు లైన్లను తొలగించారు.ఈ విషయమై సంబంధిత వీధి ప్రజలు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించగా మాకు సంబంధం లేదంటూ వారు అంటున్నారని వీధి ప్రజానీకం వాపోతున్నారు. మరో ప్రక్క నీరు లేక ఆ వీధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ నాయకుడైనా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అలా కాక మేము రోడ్లు వేసాము మిగిలిన విషయాలు మీరు చూసుకోవాలి చెప్పటందారుణమని ఆ వీధి ప్రజలు సంబంధిత అధికారుల తో పాటు కూటమి ప్రభుత్వంపై సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సక్రమంగా సాగర్ నీటి సరఫరా జరిగి ఉండేదని కానీ రోడ్లు వేస్తున్నామన్న నెపంతో పైప్ లైన్లను తొలగించార ని ప్రస్తుతం నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని సాక్షాత్తు ప్రజలే తెలియజేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.. ఇరు పార్టీలకు చెందిన నాయకులు నివాసముంటున్న ఆ ప్రాంతంలోనే పరిస్థితి ఇలా ఉంటే మరి మిగిలిన ప్రాంతాలలో పరిస్థితి నాయకుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా నాయకులు స్పందించి సాగర్ నీటి పైప్లైన్ సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని వారి కోరుతున్నారు. తాము ప్రశ్నించిన ఏ నాయకుడితో సహా అధికారులు సైతం స్పందించడం లేదని అందుకే పత్రిక ముఖంగా తాము వేడుకుంటున్నట్లు వారు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వైభవంగా వాసవి జాగృతి క్లబ్ తొలి కార్యవర్గ ప్రమాణ స్వీకారం



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 17): వాసవి జాగృతి క్లబ్ తొలి కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వాసవి మాతకు అభిషేకము,శాంతి హోమం కార్యక్రమము అనంతరము వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం తొలి కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్య వైశ్యుల వ్యాపార అభివృద్ధి డెవలప్మెంట్ మీటింగ్ చాలా సక్సెస్ అయినట్లు జాగృతి క్లబ్ మార్కాపురం వారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంత ర్జాతీయ అధ్యక్షులు ఆర్యన్ డాక్టర్ తిరివీధి వేణుగోపాల్, వాసవి వ్యాపార వికాస్ కో ఆర్డినేటర్ రంగా చంద్రశేఖర్ తదితర నాయకులు విచ్చేశారు. వాసవి జాగృతి క్లబ్ అధ్యక్షురాలిగా గుడిగుంట్ల రేవతి, కార్యదర్శిగా మాకం భాస్కర్, కోశాధికారిగా ఇమ్మడిశెట్టి ప్రశాంతి పదవీ బాధ్యతలను స్వీకరించి ఆర్యన్స్, విచ్చేసిన వారి అందరి శుభాకాంక్షలు అందుకున్నారు.అమ్మవారి దీవెనలు స్వీకరించారు.గోల్డ్ హౌసి విజేత గా పువ్వాడ ప్రవల్లిక,నాయుడు బజారువారు సొంతం చేసుకున్నట్టుగా తెలియజేశారు.

## పి.ఆర్.సి తో పాటు హెల్త్ కార్డులు విడుదల చేయాలి



**- స్పందన లో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందచేసిన విశ్రాంత ఉద్యోగులు**

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 17): 2023 జూలై నుండి ఏర్పాటు చేయాల్సిన పి.ఆర్.సి. కమీషన్ వెంటనే పి.ఆర్.సి. కమీషన్ ఏర్పాటు చేసి కమీషనర్ ని నియవించి ఐ.ఆర్. ప్రకటించాలని, హెల్త్ కార్డులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు నిరసన తెలిపి, అనంతరం సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు రావలసిన డి.ఆర్. బకాయిలు, పి.ఆర్.సి. బకాయిలు వెంటనే ఇప్పించాలని, వాటి సొమ్ము తీసుకోకుండానే చాలా మంది మరణిస్తున్నారని అన్నారు.గత పి.ఆర్.సి.లో తగ్గించిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పూర్వ పద్ధతిలో 70 సంవత్సరములకు 10 శాతము, 75 సంవత్సరములకు 15 శాతము గా పునరుద్ధరణ చేసి ఇప్పించాలని కోరారు. ఇ.హెచ్.యస్. కార్డు పై వైద్యము చేయమని హాస్పిటల్ వారు చెబుతున్నారని మెడికల్ రీయింబర్స్ మెంట్ పై చేయించుకో అంటున్నారని,ఆర్థిక వెసులుబాటు లేక చాలా మంది చేయించు కోలేక పోతున్నారని వెంటనే తగిన చర్యలు తీసుకొని ఈ హెచ్ ఎస్ కార్డుపై క్యాష్ లెస్ వైద్యం పూర్తి స్థాయిలో అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఐ బాల సుబ్బారావు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదలైన పదవ తంగతి పరీక్షలు





అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 17): 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలు తర్లుపాడు మండలంలో ప్రశాంతంగా మొదలయ్యాయి. మండల కేంద్రమైన తర్లుపాడు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం గాను,తుమ్మల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరో పరీక్ష కేంద్రం గాను ఎంపిక చేశారు. తర్లుపాడు పరీక్ష కేంద్రంలో మొత్తం 173 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 169 విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, అలాగే తుమ్మల చెరువు పరీక్ష కేంద్రంలో మొత్తం158 విద్యార్థులకు గాను 157 మంది విద్యార్థులు హాజరయ్యారని ఒక విద్యార్థి మాత్రమే గైర్హాజరయ్యారు అని అధికారులు తెలియజేశారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా ఎస్సైబి. బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు త్రాగు నీటిని ఏర్పాటు చేశారు. తుమ్మల చెరువు పరీక్ష కేంద్రం వద్ద కస్టోడియన్ అండ్‌హోసిట్టింగ్ స్క్వాడ్ బి.వెంకటేశ్వర్ల నాయక్ పర్యవేక్షణలో విద్యార్థులు ఎటువంటి మాస్ కాపీయింగులకు పాల్పడకుండా దగ్గరుండి తగు జాగ్రత్తలుతీసుకున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 20 ఎకరాల బత్తాయి తోట దగ్ధం




అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 17): మండలం లోని తంగిరాల పల్లి పంచాయతీ తమ్మడపల్లి గ్రామానికి చెందిన రైతు గద్దం శ్రీనివాస్ బత్తాయి తోట వల్ల అధిక దిగుబడి వస్తున్నాయని తన 20 ఎకరాలలో బత్తాయి చెట్లు వేసి సాగు చేస్తున్నారు. బత్తాయి చెట్లు కోతకు రావడంతో తన కష్టాలు తీరుతాయని రైతు ఆనందంగా ఉన్న సమయంలో సోమవారం ఉదయం కరెంట్ షాటేజ్ తో చేతికి అందిన 20 ఎకరాల బత్తాయి తోట దగ్ధం అయ్యింది పంట కోసి మోటర్లకి ఎరువులకి చేసిన అప్పు తీర్చొచ్చు అనుకున్న రైతు గద్దం శ్రీనివాస్ కు కన్నీరు మిగిలింది 20 ఎకరాల బత్తాయి తోట మొత్తం కాలిబూడిదైంది. ఒక్క రూపాయి కూడా చేతతికందకుండా రైతు నష్టపోయాడు. ఘటనకు సంబంధించి 15 లక్షల నష్టం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. రైతు గద్దం శ్రీనివాస్ గతంలో పొలంలో బోర్లు వేసి నీరు పడక నష్టం వచ్చి రెండు ఎకరాలు భూమిని అమ్ముకున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఘటన జరగడంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా బాధిత రైతు పరిస్థితి అయింది. తోట పక్కన ఉన్న నక్క శ్రీనివాసులు పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈయనకు కూడా సుమారు 50 వేలు నష్టం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. నష్టాల్లో ఉన్న రైతులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# రేషన్ షాపుల వద్ద స్టాక్ పాయింట్ పట్టి ఏర్పాటు చేయాలి



## - ప్రభుత్వ నమూనా ప్లెక్సీ ఏర్పాటు అయ్యేలా చూడాలి

## - బీజేపీ నాయకుల డిమాండ్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 17): మండలం లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం కింద ఇస్తున్న ఉచిత బియ్యం రేషన్ షాపుల వద్ద స్టాక్ పాయింట్ పట్టి ఎక్కడ కూడా పాటించడం లేదని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ పథకానికి సంబంధించి రేషన్ షాపుల వద్ద ప్రభుత్వ నమూనా ప్లెక్సీ ఏ ఒక్క రేషన్ షాపు వద్ద కనిపించడం లేదు అని, వెంటనే సంబంధిత అధికారులు అమలయ్యేలా చూడాలని బిజెపి నాయకులు తహశీల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరరావు, ఎర్రగొండపాలెం బిజెపి మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ, సీనియర్ నాయకులు బాదరయ్య గౌడ్, జోనల్ ఇంచార్జి వెంకటేష్ నాయక్, అశోక్ కుమార్ నాగా చారి లు పాల్గొన్నారు.

# మేమున్నాం సేవాసమితి సేవలకు అవార్డు



అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి. 17): పొన్నూరు పట్టణానికి చెందిన ఉమా శంకర్ అనే వ్యక్తి పొన్నూరు బ్లడ్ సొసైటీ అనే సంస్థను ఏర్పాటు చేసి గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తన స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి తొమ్మిదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటు వంటి ఎందరికో సేవ మూర్తులకు గౌరవ ప్రదంగా సన్మాన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గిద్దలూరు చెందిన మేమున్నాం సేవాసమితి చేస్తున్న సేవలను గుర్తించి మేమున్నాం సేవా సమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డిని శాలువా మెమెంటో లతో సత్కరించడం జరిగింది . ఈ సందర్భంగా చల్లా అశోక్ రెడ్డి మాట్లాడుతూ పొన్నూరు అసోసియేషన్ వారు చేస్తున్న ఈ కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలుపుతూ ముమ్ముందు ప్రతి సేవా మూర్తులందరికీ ఇలాంటి అనేక గౌరవాలు దక్కాలని ప్రజల్లో మంచి పేర్లు ప్రఖ్యాతలు పొందాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి వారి సేవలను ప్రజలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమా శంకర్ కు, అదేవిధంగా వారి టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
18 మంగళవారం , మార్చి 2025

# వెలిగొండ ప్రాజెక్టుకు రు.1500 కోట్ల పైన నిధులు కేటాయించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్




అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 17): ఈ బడ్జెట్ లోనే వెలిగొండ ప్రాజెక్టుకు 359 కోట్ల రూపాయలను సవరించి 2026 వరద సీజన్ నాటికి నీరు విడుదల చేయాలంటే కనీసంగా రు. 1500 కోట్ల పైన నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గత నాలుగు రోజులుగా మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో జీపు యాత్ర సాగుతుంది. అందులో భాగంగా సోమవారం మార్కాపురం పట్టణంలో జీపు యాత్ర నిర్వహించడం జరిగింది. మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సెంటర్లో జీపు యాత్రను ఉద్దేశించి వారు మాట్లాడారు. బడ్జెట్ సమావేశాలు 24 తేదీతో ముగిస్తున్నాయని, వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయించిన అతి స్వల్పమైన 359 కోట్ల రూపాయలు కేటాయించడం సరికాదన్నారు. వెలుగొండ పరివాహక ప్రాంతంలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఈ బడ్జెట్ పై కనీసం పెదవి విప్పకపోవడం వెలుగొండ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. మార్కాపురం మెడికల్ కళాశాలను అర్ధాంతరంగా నిలిపివేయడం, డాక్టర్లు బదిలీ చేయడం వల్ల మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రి నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కళాశాలను నిర్మించాలని, ప్రైవేట్ మెడికల్ కళాశాల వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, వైద్యం అత్యంత ఖరీదైన వస్తువుగా ప్రైవేట్ యాజమాన్యం నిర్వహిస్తుందని అన్నారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా చేసి మరలా మార్కాపురంలో అడుగు పెడతానని, గెలిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటించినా కూడా తమ వాగ్దానాన్ని నెరవేర్చకపోవడం, దాటవేయడం మార్కాపురం జిల్లా పట్ల కూడా తెలుగుదేశం వైఖరి అర్థమవుతుందని అన్నారు. ఈనెల 20 తేదీన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని మార్కాపురం పట్టణం, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ జీపు జాత కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి కె యం రఫీ, సిపిఎం నాయకులు పందిటి రూబేను, గుంటూరు కొండయ్య, కట్టా సుబ్బారావు, నిర్వాసితులు వెంకటేశ్వర్లు , బాల పిచ్చయ్య అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి 17): చాలా కాలంగా పరిష్కారం కు నోచుకోని రిటైర్ ఉద్యోగుల సమస్యలపై సంఘం నాయకులు  సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి, స్పందనలో అర్జీలు అందచేశారు. గిద్దలూరు యూనిట్లో రిటైర్డ్ ఉద్యోగులు అందరూ స్పందించి ఐక్యంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ ఆంజనేయులు కు వినతి పత్రం అందజేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలు, పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, పి ఆర్ సి కమిషన్ ను వెంటనే నియమించి కమిషన్ నివేదిక  వచ్చేంతవరకు ఇప్పటినుండి ఐ ఆర్ ను ప్రకటించాలని, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ను 70 సంవత్సరాల వారికి 10 శాతం 75 సంవత్సరముల వారికి 15 శాతం తో వెంటనే పూర్వం ఇస్తున్న విధంగా పునరుద్ధరించాలని,అన్ని హాస్పిటల్లో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేలా చేసి క్యాష్ లెస్ వైద్య సదుపాయం కల్పించాలని మొదలగు డిమాండ్లతో విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ  కార్యక్రమం లో ప్రధాన పాత్ర వహించిన ఎం. భాస్కర్ రెడ్డి, జి.శ్రీనివాసులు, కె.బాలరాజు,పిచ్చి రెడ్డి, బాల గురవయ్య, రామలింగయ్య,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైవి మృతికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 17):  రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, వారి తనయుడు అన్నా కృష్ణచైతన్య లు పిచ్చమ్మ పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వైవీ సుబ్బారెడ్డి ని కలిసి పరామర్శించారు. అన్నా వెంట మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, పత్తి కృష్ణ తదితరులున్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం




మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.

కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

# కొత్త గా ఉద్యోగం పొందిన వారు చిత్తశుద్ధితో పనిచేయాలి: కలెక్టర్



అగ్ని న్యూస్, ఒంగోలు( మార్చి 17):

కొత్త గా ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆకాంక్షించారు. కారుణ్య కోటాలో అర్హులైన 38 మందికి సోమవారం గ్రీవెన్స్ హాలు ఆమె నియామక పత్రాలను అందించారు. ప్రభుత్వ సర్వీస్ లోకి వస్తున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. వృత్తిపరమైన నైపుణ్యం పెంచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)